
శ్రీ శంకరాచార్య విరచిత

శ్రీ దక్షిణామూర్తి స్తోత్రమ్ .2.

శ్రీరస్తు   శుభమస్తు

- భావార్ధముతో -



అవిఘ్నమస్తు

సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్, 3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

Kiron Type Institute
Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్
Kiron Type Institute
Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

శ్రీ దక్షిణామూర్తి స్తోత్రమ్ .2. - భావార్థముతో -

01. ఉపాసకానాం యదుపాసనీయం
ఉపాత్తవాసం వటశాఖిమూలే।
తద్ధామ దాక్షిణ్య జుషా స్వమూర్త్యా
జాగర్తు చిత్తే మమ బోధరూపమ్॥

ఉపాసకులకు ఉపాసింపదగినది, మర్రి చెట్టు క్రింద నివసించునది, జ్ఞానరూపమైనది అగు తేజస్సు దయామయమైన తన రూపముతో నా హృదయమునందు వెలుగొందుగాక!

- - - === - - -

02. అద్రాక్షమక్షీణ దయానిదానం
ఆచార్యమాద్యం వటమూలభాగే।
మౌనేన మందస్మిత భూషితేన
మహర్షిలోకస్య తమో నుదన్తమ్॥

క్షీణించని దయ కలవాడై మర్రిచెట్టు క్రింద కూర్చుని చిరునవ్వు లొలుకు మౌనముతో మహర్షుల అజ్ఞానాంధకారమును పారద్రోలుచున్న ఆది గురువుని దర్శించితిని.

- - - === - - -

03. విద్రావితాశేష తమోగణేన
ముద్రావిశేషేణ ముహుర్మునీనామ్।
నిరస్య మాయాం దయయా విధత్తే

Kiron Type Institute

దేవో మహాంస్తత్వ మసీతిబోధమ్॥

అనంతములైన అజ్ఞానములను తొలగించు జ్ఞానముద్రతో దక్షిణామూర్తి మునుల యొక్క మోహమును పోగొట్టి దయతో " తత్త్వమసి " అని బోధించు చున్నాడు.

– – – === – – –

04. అపారకారుణ్య సుధాతరంగైః
అపాంగపాతై రవలోకయంతమ్।
కఠోరసంసార నిదాఘతప్తాన్
మునీనహం నౌమి గురుం గురూణామ్॥

కఠోర సంసారమనే మండుటెండలో తపించుచున్న మునులను అంతులేని కరుణామృత తరంగములైన కటాక్షములతో సేదదీర్చుచున్నవాడు, గురువులకే గురువైన వాడు అగు దక్షిణామూర్తిని నేను నమస్కరించుచున్నాను.

– – – === – – –

05. మమాద్యదేవో వటమూలవాసీ
కృపావిశేషాత్ కృతసన్నిధానః।
ఓంకారరూపా ముపదిశ్య విద్యామ్
అవిద్యకధ్వాన్ తమపాకరోతు॥

మఱ్ఱిచెట్టు క్రింద నివసించు దక్షిణామూర్తి కరుణతో దరిచేరినవాడై నాకు ఇప్పుడే ఓంకారరూపమైన విద్యనుపదేశించి అజ్ఞానాంధకారమును తొలగించుగాక.

– – – === – – –

06. కలాభిరిందో రివ కల్పితాంగం

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

ముక్తాకలాపైరివ బద్ధమూర్తిమ్।
ఆలోకయే దేశిక మప్రమేయం
అనాద్యవిద్యా తిమిరప్రభాతమ్॥

చంద్రకళలతో నిర్మించనట్లున్న శరీరము కలవాడు, ముత్యాలరాశులతో చేయబడినట్లున్న ఆకారముకలవాడు, అనాదియైన అజ్ఞానాంధకారమును తొలగించువాడు అగు అద్వితీయుడైన గురువును చూచుచుంటిని.

– – – === – – –

07. స్వదక్షజానుస్థిత వామపాదం
పాదోదరాలంకృత యోగపట్టమ్।
అపస్మృతేరాహిత పాదమంగే
ప్రణౌమి దేవం ప్రణిధానవంతమ్॥

తన కుడిమోకాలుపై ఎడమకాలునుంచినవాడు, పాదమధ్యమున యోగపట్టము కలవాడు, ధ్యానసమయమునందు తొడపైకి జారిన పాదము కలవాడు, ధ్యాన నిమగ్నుడగు దక్షిణామూర్తిని నమస్కరించుచున్నాను.

– – – === – – –

08. తత్త్వార్థమంతే వసతామృషీణాం
యువాపి యః సన్ను పదేష్టుమీష్టే।
పణౌమి తం ప్రాక్తనపుణ్యజాలైః
ఆచార్యమాశ్చర్య గుణాధివాసమ్॥

యువకుడైననూ, ఏ దక్షిణామూర్తి తన వద్దకు చేరిన మునులకు తత్త్వమును ఉపదేశించుటకు సమర్థుడో, ఆశ్చర్యకరము లైన గుణములు కల అట్టి ఆచార్యుని నా పూర్వపుణ్యములచే నమస్కరించుచున్నాను.

Kiron Type Institute

- - - === - - -

09. ఏకేన ముద్రాం పరశుం కరేణ
కరేణ చాన్యేన మృగం దధానః।
స్వజానువిన్యస్త కరః పురస్తాత్
ఆచార్యచూడా మణిరావిరస్తు॥

ఒకచేతితో జ్ఞానముద్రను, వేరొక చేతితో గొడ్డలిని, ఇంకొక చేతితో లేడిని ధరించి నాల్గవ చేతిని మోకాలుపై నుంచిన ఆచార్య చూడామణియగు దక్షిణామూర్తి నా ఎదుట ప్రత్యక్షమగుగాక.

- - - === - - -

10. ఆలేపవంతం మదనాంగభూత్యా
శార్దూలకృత్త్యా పరిధానవంతమ్।
ఆలోకయే కంచన దేశికేంద్రం
అజ్ఞానవారా కరబాడబాగ్నిమ్॥

మన్మథుని దహించిన బూడిదను పూసుకొన్నవాడు, పెద్దపులితోలు కట్టుకున్నవాడు, అజ్ఞాన సముద్రమును శుష్కింపచేయు బడబాగ్ని వంటివాడు అగు గురువర్యుని దర్శించుకొనుచున్నాను.

- - - === - - -

11. చారుస్మితం సోమకలావతంసం
వీణాధరం వ్యక్త జటాకలాపమ్।
ఉపాసతే కేచన యోగినస్త్వామ్
ఉపాత్తనాదానుభవ ప్రమోదమ్॥

అందమైన చిరునవ్వు కలవాడవు, చంద్రకళను తలపై ధరించినవాడవు, వీణను పట్టుకున్నవాడవు, జటాజూటము కలవాడవు, నాదము ననుభవించుచూ ఆనందించుచున్నవాడవు అగు నిన్ను కొందరు యోగులు ఉపాసించుచున్నారు.

- - - === - - -

12. ఉపాసతే యం మునయః శుకాద్యా
నిరాశిషో నిర్మ మతాధివాసాః।
తం దక్షిణామూర్తి తనుం మహేశం
ఉపాస్మహే మోహ మహార్తిశాన్త్యై॥

శుకుడు మొదలగు మునులు ఆశలను వీడి మమకారమును వదలి ఉపాసించుచున్న దక్షిణామూర్తి స్వరూపుడైన పరమేశ్వరుని, అజ్ఞానమనే మహాదుఃఖము నశించుటకై ధ్యానించుచున్నాను.

- - - === - - -

13. కాన్త్యా నిందిత కుందకందల
వపుర్ న్యగ్రోధ మూలే వసన్।
కారుణ్యామృత వారిభిర్ ముని-
-జనం సంభావ యన్వీక్షితైః॥

తెల్లని మల్లి పువ్వుల కంటే అధికమైన కాంతితో ప్రకాశించు శరీరము కలవాడు, మర్రిచెట్టుక్రింద ఉన్నవాడు, కరుణా సముద్రుడు, తనచూపులచే మునులను ఆదరించుచున్నవాడు,

- - - === - - -

14. మోహధ్వాంత విభేదనం
విరచయన్ బోధేన తత్తాదృశా।
దేవస్తత్త్వమసీతి బోధయతు మాం
ముద్రావతా పాణినా॥

ఉపదేశముచే మునుల యొక్క అజ్ఞానాంధకారమును భేదించుచున్నవాడు అగు దక్షిణామూర్తి జ్ఞానముద్రను ధరించిన తనచేతితో నాకు " తత్త్వమసి " అను మహా వాక్యార్థమును బోధించుగాక!

\- - - === - - -

15. అగౌరగాత్రై రలలాటనేత్రైః
అశాన్తవేషై రభుజంగభూషైః।
అబోధముద్రై రనపాస్తనిద్రైః
అపూర్ణకామై రమరైరలం నః॥

తెల్లని శరీరములు లేనివారు, నుదుటి యందు మూడవకన్నులేనివారు, శాంతమైన వేషము లేనివారు, సర్పాభరణములు లేనివారు, నిద్రను జయించలేనివారు, కామ పరిపూర్ణతలేనివారు (దక్షిణామూర్తి కంటే ఇతరులు) అగు దేవతలతో మాకు పని లేదు.

\- - - === - - -

16. దైవతాని కతి సన్తి చావనౌ
నైవ తాని మనసో మతాని మే।

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

దీక్షితం జడధి యామనుగ్రహే
దక్షిణాభిముఖ మేవ దైవతమ్॥

భూమిపై ఎంతమంది దేవతలు లేరు? వారు నా మనస్సుకు నచ్చినవారు కారు. మందమతులను సైతం అనుగ్రహించు దీక్షకలవాడు, దక్షిణ దిక్కువైపున్న ముఖము కలవాడు అగు దక్షిణామూర్తియే దైవము.

- - - === - - -

17. ముదితాయ ముగ్ధ శశినావతంసినే
భసితావలేప రమణీయమూర్తయే।
జగదింద్రజాల రచనాపటీయసే
మహసే నమోస్తు వటమూలవాసినే॥

ఆనందస్వరూపుడు, తలపై బాలచంద్రుని ధరించినవాడు, భస్మముపూసుకొన్న సుందర శరీరము కలవాడు, ప్రపంచమనే ఇంద్రజాలమును ప్రదర్శించుటలో సమర్థుడు, మర్రిచెట్టుక్రింద ఉన్నవాడు అగు తేజోమూర్తికి నమస్కారము.

- - - === - - -

18. వ్యాలంభినీభిః పరితో జటాభిః
కలావశేషేణ కలాధరేణ।
పశ్యల్లలాటేన ముఖేందునాచ
ప్రకాశశే చేతసి నిర్మలానామ్॥

ఓ దక్షిణామూర్తీ! చుట్టూ వ్రేలాడుచున్న జడలతో, ఒక్క చంద్రకళతో, మూడవ కంటితో, చంద్రుని వంటి ముఖముతో నీవు పుణ్యాత్ముల హృదయమునందు ప్రకాశించు చున్నావు.

- - - === - - -

Kiron Type Institute
Kiron Type Institute

19\. ఉపాసకానాం త్వముమాసహాయః
పూర్ణేందుభావం ప్రకటీకరోషి।
యదద్య తే దర్శనమాత్రతో మే
ద్రవత్యహో మానసచంద్రకాంతః॥

ఓ దక్షిణామూర్తీ! నిన్ను ఉపాసించువారికి పార్వతితో కలసి పూర్ణచంద్రుని వలే కనబడుచున్నావు. కనుకనే నా మనస్సనే చంద్రకాంతశిల నీ దర్శన మాత్రముననే నేడు ద్రవించుచున్నది.

\- - - === - - -

20\. యస్తే ప్రసన్నా మనుసందధానో
మూర్తిం ముదా ముగ్ధ శశాంకమౌళేః।
ఐశ్వర్యమాయుర్ లభతే చ విద్యాం
అన్తే చ వేదాన్త మహారహస్యమ్॥

అన్తే చ వేదాన్త మహారహస్యమ్॥
అన్తే చ వేదాన్త మహారహస్యమ్॥

ఓ దేవా! తలపై బాలచంద్రుని ధరించిన నీ ప్రసన్నమూర్తిని సంతోషముతో ధ్యానించువారికి ఐశ్వర్యము, దీర్ఘాయువు, జ్ఞానము లభించి చివరిగా వేదాంత రహస్యము సిద్ధించును.

\- - - === - - -

\- - ఇతి **శ్రీ దక్షిణామూర్తి స్తోత్రమ్** సంపూర్ణమ్ - -

\- - - === - - -

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్
Kiron Type Institute
Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్
Kiron Type Institute
Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్





Kiron Type Institute